నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

శుక్రవారం 13 అక్టోబర్ 2023 | FRIDAY, OCTOBER 13, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12


- 'గండి' నిర్మాణంతో 20 గ్రామాల్లో పెరిగిన భూగర్భ జలాలు
- రూ.8.81 కోట్లతో నిర్మాణం పూర్తి
- భూనిర్వాసితులకు రూ.2.26 కోట్లు చెల్లింపు
- ప్రకృతి అందాల సోయగం... మెట్ట రైతన్నకు ఆధారం
- 'గండి'ని స్వయంగా సందర్శించి అభివృద్ధి చేయించిన సీఎం కేసీఆర్
- ఒకసారి చెరువు నిండితే రెండేండ్ల వరకు సాగునీటికి ధోకా ఉండదు..
- వెయ్యి ఎకరాల ఆయకట్టుకు భరోసా



# మన చెరువు మహాసముద్రం

## సీఎం కేసీఆర్ విజన్‌తో మహాసముద్రం చెరువుకు మహర్దశ

**తరతరాల నిర్లక్ష్యానికి చెక్ పెడుతూ** స్వరాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాసముద్రం చెరువు గండి పనులు చేయించింది. హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్ గ్రామ శివారులో చుట్టూ గుట్టలు...గుట్టల మధ్య విశాలమైన లోయలో సహజసిద్ధంగా ఏర్పడిన మహా సముద్రం చెరువును ప్రజలు 'మహా సముద్రం'గా పిలుచుకునేవారు. వర్షాకాలంలో నిండుకుండలా ఉండి చుట్టుపక్కల గ్రామాల్లో భూగర్భ జలాలు పెంచి రైతులకు సిరులు కురిపించింది. చిన్ననీటి వనరు అయినా ఎక్కువ ప్రయోజనాలు ఉన్నాయని గుర్తించి సీఎం కేసీఆర్ రూ.6.55 కోట్లను కేటాయించి గండి పనులు పూర్తి చేయించారు. మరో 2.26కోట్ల నిధులను భూనిర్వాసితులకు పరిహారంగా ఇచ్చారు. మొత్తం రూ.8.81కోట్లతో గండి నిర్మాణం పూర్తి చేయించడంతో ఆయకట్టు రైతులకు భరోసా ఏర్పడింది. పుష్కలంగా పంటలు పండుతున్నాయి. *- హుస్నాబాద్, అక్టోబర్ 12*

**తెలంగాణ రాష్ట్రం వస్తే ఏమొస్తదన్న వారికి** మహాసముద్రం చెరువు గండిని ఉదాహరణగా చూపించవచ్చు. ఎప్పుడో ఆరు దశాబ్దాల క్రితం గండిపడిన ఈ చెరువు మరమ్మతులను సమైక్య రాష్ట్రంలో అప్పటి పాలకులు విస్మరించారు. రైతులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పాలకులు మరమ్మతులను పట్టించుకోలేదు. ఫలితంగా వరద నీరు నిల్వ ఉండక పోవడంతో చుట్టుపక్కల గ్రామాల్లోని వ్యవసాయ బావుల్లో నీళ్లు అడుగంటి ఆయకట్టు కింద వ్యవసాయం కుంటుపడింది. స్వరాష్ట్రంలో ఈ చెరువుకు మహర్దశ పట్టింది.



# లక్ష మందితో జనగామ సభ

## పల్లెలన్నీ ప్రజా ఆశీర్వాద సభకే..

- కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- ప్రజాసేవ చేసేందుకే జనగామ బరిలోకి
- బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- సభ ఏర్పాట్లు, జనసమీకరణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం
- మరోసారి గులాబీజెండా ఎగురవేయాలని పిలుపు

8

చేర్యాలలో మాట్లాడుతున్న జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి





హుస్నాబాద్‌లో సీఎం సభాస్థలి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వొడితెల

# ప్రతిష్టాత్మకంగా ప్రజా ఆశీర్వాద సభ

8

## సీఎం కేసీఆర్ తొలి సభను విజయవంతం చేద్దాం

- బహిరంగ సభ వద్ద అన్ని సౌకర్యాలు
- ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- హుస్నాబాద్‌లో సభాస్థలం పనుల పరిశీలన
- ముమ్మరంగా సాగుతున్న పనులు

# సీఎం కేసీఆర్ వెంటే దుబ్బాక

- ఎమ్మెల్యే రఘునందన్ మాయమాటలు నమ్మి యువత మోసపోవద్దు
- దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి
- బీజేపీ నుంచి తిరిగి ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మిరుదొడ్డి ఉప సర్పంచ్
- పెద్దగుండవెల్లి బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

3

మెదక్ ఎంపీ, దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

